జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ ఆదివారం 7 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 126 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏరియాఇంచార్జ్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి



రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డీజీపీ మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి



## ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ, వార్డు సభలు



## జూన్ 10 తేదీకల్లా ధాన్యం కోనుగోలు పూర్తి చేస్తాం...

జిల్లాలో జూన్ 10 నాటికల్లా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లోని వరిధాన్యం కోనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా లారీల కొరత లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షించాలని జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిసిఓ రామ్మోహన్ రావు, సంబంధిత అధికారులను ఆదేశించారు. లారీలు రాకపోవడం వల్లనే ధాన్యం నిలువలు పేరుకుపోతుందని తమ ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని రైతులు మొరపెట్టుకున్నారు.





## సినిమా సీన్ తరహాలో దొంగలను వేటాడిన పోలీసులు...

### ఎట్టకేలకు చిక్కిన దొంగలు

### 2ఆటోలు, 3ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**నాగిరెడ్డిపేట్,జూన్ 6(ప్రజాజ్యోతి);**

అర్ధరాత్రి ఆటో దొంగతనానికి ప్రయత్నించి పారిపోతున్న నిందితులను పోలీసులు సినిమా సీన్ తరహాలో దొంగలను పట్టుకున్న సంఘటన నాగిరెడ్డిపేటలో సంచలంగా మారింది. నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షఫియోద్దీన్ తన ఆటోను ఇంటిలోపల పార్కు చేసి నిద్రపోయాడు. అదే రోజు రాత్రి అందాజ 4 గంటలకు తెల్లవారుజామున లేచి చూసిన షఫీ తన ఆటో కనిపించడం లేదని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని పోలీసులకు పిర్యాదు చేశాడు. అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు రెండు మోటార్ సైకిళ్లపై అనుమానాస్పదంగా వెళుతున్న వారిని గుర్తించి వివరాలు అడుగగా ఒక బైక్ ను అక్కడే వదిలేసి మరో బైక్ తో పరారయ్యారు. దింతో పోలీసులు వెంటనే పెట్రో కార్ సిబ్బందికి సమాచారం అందించారు. పెట్రో కార్ సిబ్బంది సురేష్ గౌడ్, సుదర్శన్ తమ వాహనంతో అనుమానితులను పట్టుకోవడానికి ప్రయత్నించగా . జాతీయ రహదారిపై సాగిన ఈ ఛేజింగ్ చేసి నిందితులను బైక్ ను ఆపే ప్రయత్నం చేశారు. నిందితులు చాకచక్యంగా తప్పించుకుని ఎల్లారెడ్డి వైపు వెళ్లారు. ఈ విషయాన్ని నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ కు సమాచారం అందించారు. దీంతో ఎస్సై రంగంలోకి దిగడంతో నిందితులు మాల్తుమ్మెద గేట్ వద్ద బైక్ ను వదిలేసి పొలాల వైపు పరుగులు తీశారు. పోలీసులు వెంటనే మాల్తుమ్మెద ఉపసర్పంచ్ కుమార్ కు సమాచారం అందించగా, ఉపసర్పంచ్ అప్రమత్తమై గ్రామస్తులను అప్రమత్తం చేసి పోలీసులతో కలిసి టార్చ్ లైట్ వెలుగుతో గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల గాలింపులో ఎలాగైనా దొరికిపోతామని నిందితులు వెంటనే తమ మరొక గ్యాంగ్ లోని మరో ముగ్గురికి ఫోన్ చేసి లొకేషన్ పంపారు. ఆ వెంటనే దొంగిలించిన ఆటోలో ఆ ముగ్గురు పోచారం చెరువు కట్ట ప్రాంతానికి చేరుకొని తమ సహచరులను తప్పించే ప్రయత్నం చేశారు. కానీ పోలీసులు తమ కదలికలను గుర్తించి వెంటాడడంతో నిందితులు ఆటోని వదిలివేసి పొలాల వైపు పరుగులు తీశారు. ఒక వైపు పోలీసులు, మరో వైపు పోచారం యువకులు అందరూ కలిసి అనుమానితులు కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన ఎస్సై మెదక్ జిల్లాలోని జక్కన్న పెట్ గ్రామా సర్పంచ్ కు సమాచారం అందించారు. దీంతో ఆయన గ్రామస్తులతో కలిసి



గ్రామ ప్రవేశం మార్గాల వద్ద అప్రమత్తంగా మోహరించారు. ముందు నుండి జక్కన్న పేట్ గ్రామస్థులు వెనుక నుండి పోలీసులు, గ్రామస్తులు, వెంబడిస్తుండగా ముందు వైపు జక్కన్న పెట్ గ్రామస్తులు ఎస్సై మరియు పోలీసులు సిబ్బంది ఉండడంతో అక్కడి నుండి తప్పించుకొని పోచారం వైపు రాగా వాహనం తనిఖీ చేస్తున్న పోలీసులు ఆ నలుగురిని పట్టుకున్నారు. మరో వ్యక్తి మాత్రం పరారయ్యాడు.

**పట్టుబడిన నిందితుల వివరాలు**

1 చింత బాల్ రాజు

2, షేక్ ఫయాజ్

3 డి కార్తీక్ రెడ్డి

4, అవుతి రమేష్

5. సిసిఎల్ ఈ నిందితుల హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, మెదక్, నాగర్ కర్నూల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో గతంలో నేరాలకు పాల్పడినట్టు విచారణలో వెల్లడించారు. నిందితుల నుంచి 2ఆటోలు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు .నిందితులను వెంబడించి పట్టుకున్న ఎస్సై భార్గవ్ గౌడ్, కానిస్టేబుల్ సురేష్ గౌడ్, ఏఆర్ పిసి సుదర్శన్, పిసి వాజిద్ మరియు పోలీసులకు సహకరించిన మాలుతుమ్మెద, పోచారం, జక్కన్న పెట్ గ్రామస్తులను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

# కేంద్రం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి

**.ఎం.ఎస్.పి. చట్టం చేసి అమలు చేయాలి**

**లిబ్రూ×(మీ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ డిమాండ్**





**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 6** లిసిరికొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా .కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని,ఎం.ఎస్.పి. చట్టం చేసి అమలు చేయాలని జ్రూ×(మీ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ డిమాండ్ చేశారు. అఖిల భారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభ పిలుపు మేరకు సిరికొండ లో శనివారం నాడు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. జ్రూ×(మీ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ మాట్లాడుతు: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులపై కక్షగట్టి కార్పొరేట్లకు అనుకూలంగా చర్యలు తీసుకుంటున్నది. క్రమక్రమేనా వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పొరేట్ల చేతిలో పెట్టడానికి కుట్రపడుతున్నదని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే ఎరువుల ధరలను ఒక్కో బస్తా పై 300 నుంచి 500 వరకు పెంచి రైతుల వెన్ను విరిచింది. ఎరువుల ధరలను పెంచడమే కాకుండా ఎరువులు రైతులకు అందకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకుంటుంది. వ్యవసాయ ఉత్పత్తులైన వరి ధాన్యం మాకు మొక్కజొన్న తదితర పంటలకు అరకొర మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకున్నది. కనీస మద్దతు ధరల చట్టబద్ధత కల్పించడానికి ఎం ఎస్ పి చట్టాన్ని చేయమని రైతులు డిమాండ్ చేస్తుంటే అనేక ఆందోళనలు చేసిన చెవిటివాడు ముందు శంఖం ఊదినట్లే ఉన్నది. పధాని మోడీ రైతుల పై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే భారీగా పెంచిన ఎరువుల ధరలను తగ్గుంచాలని, ఎం.ఎస్.పి చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి అమలుకు పునుకోవడం లేదు అన్నారు. రైతుకు ఇచ్చే ఇందిరా ఆత్మీయ రైతు భరోసా ను సకాలంలో అందివ్వాల్ని, ఎరువులు, విత్తనాలను సమయనుకూలంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ మండల నాయకులు ఇ రమేష్, బి కిశోర్, అఖిల భారత ఐక్యరైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, జిల్లా నాయకులు బి సర్పంచ్, మండల నాయకులు వి భూమాగౌడ్, జి కిరణ్, ఎన్ రాములు, ఎస్ గంగాధర్, పి ఎల్లయ్య, జే రాజు, ఎం పండరి, ఎన్ చిన్నరాజన్న, ఇ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో అవగాహన పెంపొందించేందుకే గ్రామ, వార్డు సభలు

**తాగునీటి అవసరాల కోసం త్వరలో నిజాంసాగర్ ద్వారా నీటి విడుదల**

**ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి -- పంటల మార్పిడి ఆవశ్యకతను గుర్తించాలి**

**హున్మాపూర్ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**





**నిజామాబాద్, జూన్ 06 :** సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై ప్రజలలో అవగాహన పెంపొందించాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వర్ని మండలం హున్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం స్థానిక సర్పంచ్ అప్పిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జయజయహే తెలంగాణ గీతాలాపనతో సభకు శ్రీకారం చుట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. పంటల మార్పిడి, సరైన మోతాదులో ఎరువుల వినియోగం, రక్షిత మంచినీటి సరఫరా, వర్షపు నీటిని ఓడిసిపట్టడం, భూగర్భ జలాల సంరక్షణ, విరివిగా మొక్కల పెంపకం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడం, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, వానాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో నిజామాబాద్ జిల్లా అరుదైన ఘనతను కలిగి ఉన్నదని గుర్తు చేశారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంభిస్తూ సాగు రంగంలో ప్రత్యేకతను చాటాలని రైతులకు సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున, తక్కువ సాగు నీటి అవసరం కలిగిన పంటలను విత్తుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం నోటిఫై చేసిన ఆయా పంట రకాలనే సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని, అర్హులైన రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ దోహదపడుతుందని తెలిపారు. కాగా, వర్షాభావ పరిస్థితులు తలెత్తినా కూడా బోధన్, నిజామాబాద్ పట్టణాలు, నిర్దేశిత గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రానున్న రెండు రోజులలో నిజాంసాగర్ నీటిని విడుదల చేయించి, బెల్లాల్ చెరువులోకి మళ్లించడం జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా ఈగలు, దోమల వ్యాప్తిని నివారించవచ్చని, తద్వారా వ్యాధులు సోకకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను గ్రామ పంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాలన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ(ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో కలెక్టర్ బోర్డుపై ముఖ్యమైన తేదీలు, ఇతర వివరాలు రాస్తూ అవగాహన కల్పించారు. జూన్ 25 నుండి బీ.ఎల్.ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహిస్తారని, వారికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందేలా చొరవ చూపాలన్నారు. గ్రామ సభలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, ఏసీపీ శ్రీనివాస్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రశాంత్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో

# సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతానికి అందరూ సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 06. (ప్రజాజ్యోతి)** ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 40వ వార్డులో శనివారం వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వార్డు సభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రతి కుటుంబం చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించాలని సూచించారు. "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా మురుగు కాలువల పూడిక తొలగింపు, నీరు నిల్వ కాకుండా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారులు ,వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా, సురక్షితంగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పోలీసు అధికారులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీ వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) ఎన్.వై. గిరి, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, తహసీల్దార్ హిమబిందు,పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాట్లు కొనుగోలుదారులకు షాక్ కబురు.



**(నందిపేట్, ప్రజాజ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం తాజాగా మార్కెట్ విలువలను పెంచడంతో నందిపేట మండలంలో స్థలాల రిజిస్ట్రేషన్ ఖర్చులు భారీగా పెరగనున్నాయి. నందిపేట గ్రామంలో నివాస ప్రాంతాల గజం విలువ ఇప్పటివరకు ఉన్న రూ.1,100 నుంచి రూ.1,700కు పెరగగా, ప్రధాన రహదారి వెంట ఉన్న ప్రాంతాల్లో గజం విలువను రూ.1,900గా నిర్ణయించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో గజం విలువ రూ.500 నుంచి రూ.900కు పెరిగింది. ఈ పెంపుతో స్థలాల కొనుగోలు, రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి అదనపు ఆర్థిక భారం పడనుంది. గతంలో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే రిజిస్ట్రేషన్లకు ఇప్పుడు దాదాపు రెట్టింపు రుసుము చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంతో పాటు ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే మధ్యతరగతి ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి రావడంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెరిగే అవకాశముందని స్థానికులు పేర్కొంటున్నారు.

## గడ్కోలు గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 6** సిరికొండ మండలం గడ్కోలు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజులకు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జల సంరక్షణ, పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు దోమల నివారణ పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమం లో ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి సర్పంచ్ సంద్ర లతా శంకర్ , ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, గ్రామ పంచాయతీ అధికారి ఉదయ్ కుమార్, ఏఈఓ శ్రావణి,వార్డు సభ్యులు అఖిల్, అరిగెల సావిత్రి, గుద్దేటి లక్ష్మి, బాదావత్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## సిరికొండలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ



**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 6** సిరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి బజార్ వద్ద శనివారం మహిళా సంఘం భవనా నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ భవనం మహిళా సమైక్య అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపిఎం సువర్ణ, సర్పంచ్ సాయిచరణ్, ఉప సర్పంచ్ శోభన్ వీడీసీ సభ్యులు మహిళా సంఘ సభ్యులు సీసీలు, వివోఏలు గ్రామస్తులు పాల్గొన్నారు

## జేఈఈ అడ్వాన్స్‌డ్ లో ప్రతిభ చాటిన సత్యశోధక్ పూర్వ విద్యార్థులు

విద్యార్థులను అభినదించిన ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.




**సిరికొండ ( ప్రజా జ్యోతి ), జూన్ 6 సిరికొండ** మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థులు దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక ఐఐటి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలలో ఒకటైన జేఈఈ అడ్వాన్స్‌డ్ -- 2026 ఫలితాలలో సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ర్యాంకులు సాధించడం పాఠశాలకు గర్వకారణమని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు గిరిజన (ఎ్రా ) విభాగంలో జి. శ్రీకాంత్ 797వ ర్యాంకు, డి. నీరజ్ రాథోడ్ 1958వ ర్యాంకు, వెనుకబడిన తరగతుల (ాదీజ) విభాగంలో కె. దామోదర్ 4005వ ర్యాంకు, జి. విక్రం 4913వ ర్యాంకు, సాధించి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. నలుగురు పూర్వ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం విశేషం. శనివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి అభినందించడమైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ కష్టపడి చదవడం, సరైన ప్రణాళికతో ముందుకు సాగడం మరియు ఉన్నత లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించడం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రాజేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్.** 6ఇందల్వాయి పోలీస్ స్టేషన్ ను తనకి నిర్వహించిన పి సాయి చైతన్య అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి శనివారం నాడు మధ్యాహ్నం సమయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., ఇందల్వాయి పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందల్వాయి పి. ఎస్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని , సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు కళాశాలలో సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి ఉన్నందున వాహనాల రాకపోకలపై ఎల్లప్పుడూ నిర్విరామముగా నిఘ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు సిబ్బంది 24*7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా డిచ్పల్లి సీఐ శ్రీ వినోద్ ఇందల్వాయి ఎస్సై సుమలత, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు







**కామారెడ్డి ప్రతినిధి జూన్ 06. (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి అదనపు డీజీపీ మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోళ్లు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న నిర్వహించనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాల్లో 208 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు 72,956 మంది విద్యార్థులు హాజరుకానున్నందున అన్ని జిల్లాలు సమగ్ర ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు.పరీక్ష నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, రాష్ట్ర , జిల్లా స్థాయి సమన్వయ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై వెంటనే స్పందించి, తప్పుడు ప్రచారాన్ని అరికట్టాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో పరీక్ష నిర్వహణకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని , ప్రశ్నపత్రాల రవాణా, అభ్యర్థుల నమోదు, బయోమెట్రిక్ ధృవీకరణ, తనిఖీలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 4,488 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు పేర్కొన్నారు. 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.13,577 కోట్ల కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు ఒక్కో బస్సు చొప్పున మొత్తం 553 బస్సులను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిని జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు అందజేయనున్నట్లు , సభకు సంబంధించిన ఏర్పాట్లు, మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అందజేయాల్సిన యూనిఫాంలు, ఇతర అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై నిరంతర నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామని , మహిళా అభ్యర్థుల తనిఖీ కోసం ప్రతి కేంద్రంలో మహిళా కానిస్టేబుళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# మహిళల భద్రతే లక్ష్యం ప్రజల్లో చైతన్యం నింపుతున్న కామారెడ్డి షీ టీమ్

## సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మహిళలపై వేధింపుల నివారణకు అవగాహన కార్యక్రమాలు






**కామారెడ్డి ప్రతినిధి జూన్ 06. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు కామారెడ్డిలోని కిసాన్ షాపింగ్ మాల్, ఎల్లారెడ్డి మండలం సోమర్‌పేట్ గ్రామం మరియు బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించగా, సుమారు 330 మంది ప్రజలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది లింగ సమానత్వం, మహిళలపై వేధింపులు, సోషల్ మీడియా వేధింపులు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై దాడులు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, సైబర్ బులీయింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే షీ టీమ్ అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది, మహిళలకు, బాలికలకు ఎలా ఉపయోగపడుతుంది, వేధింపులు ఎదురైనప్పుడు ఎలాంటి సహాయం అందిస్తుంది అనే విషయాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం సంబంధిత హెల్ప్‌లైన్లను సంప్రదించాలని సూచించారు. అలాగే కామారెడ్డి షీ టీమ్ నంబర్ 8712686094 ద్వారా కూడా సహాయం పొందవచ్చని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా షీ టీమ్‌ను సంప్రదించాలని, వారి భద్రత కోసం షీ టీమ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## మాయాపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహణ



**(నందిపేట ప్రజాజ్యోతి ):** మండలంలోని మాయాపూర్ గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాలపై చర్చించారు. వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు అధికారులు సూచించారు. అలాగే ప్రతి కుటుంబం కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఎఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, ప్రత్యేక అధికారి సంతోష్ రెడ్డి పాల్గొనగా, గ్రామ సర్పంచ్ బ్యాగరి జీవన్ అధ్యక్షత వహించారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మల్లాపూర్ లో స్వచ్ఛ భారత్ నిర్వహించిన ఎమ్మార్వో జి బాలయ్య



**( ఇందల్వాయి ప్రజాజ్యోతి ):** మండలంలోని మల్లాపూర్ గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాలపై చర్చించారు.

వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు అధికారులు సూచించారు. అలాగే ప్రతి కుటుంబం కనీసం మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, ప్రత్యేక అధికారి జి బాలయ్యపాల్గొనగా, గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహించారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## స్కూల్ బస్సులు ఫిట్‌నెస్‌కు సిద్ధంగా ఉంచండి: ఆర్మూర్ ఎంవీఐ రాహుల్ కుమార్




**(ప్రజాజ్యోతి - ఆర్మూర్/నందిపేట్)** ఆర్మూర్ డివిజన్ పరిధిలోని అన్ని విద్యా సంస్థలకు చెందిన బస్సులు, వాహనాలు జూన్ 12వ తేదీలోపు తప్పనిసరిగా ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకోవాలని ఆర్మూర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) రాహుల్ కుమార్ సూచించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జూన్ 12 నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తనిఖీల సందర్భంగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్, వాహన పత్రాలు, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స కిట్, అత్యవసర నిష్క్రమణ ద్వారాలు, డ్రైవర్ల అర్హతలు తదితర భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యా సంస్థల యాజమాన్యాలు గడువులోగా ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసి విద్యార్థుల సురక్షిత రవాణాకు సహకరించాలని ఆర్మూర్ ఎంవీఐ రాహుల్ కుమార్ కోరారు

## పాఠశాల పునఃప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ

మండల విద్యాధికారి శ్రీహరి



**గాంధారి, జూన్ 06 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పాఠశాల పునఃప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు శనివారం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గాంధారి జెడ్పీహెచ్ఎస్ కేంద్రం నుంచి పాఠ్యపుస్తకాలు, మండల వనరుల కేంద్రం (ఎంఆర్సీ) నుంచి నోటు పుస్తకాలను స్వీకరించి సంబంధిత పాఠశాలలకు తరలించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మొదటి రోజునే ప్రతి విద్యార్థికి అవసరమైన పాఠ్య, నోటు పుస్తకాలు అందేలా చర్యలు చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వి. శ్రీహరి తెలిపారు.పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎంఆర్సీ సిబ్బంది, సీఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యార్థులు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పాఠ్యాంశాలను సక్రమంగా అభ్యసించేలా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని అధికారులు పేర్కొన్నారు.

# యాప్ నిబంధనలతో రైతులకు యూరియా అందకుండా చేసే ..యూరియా యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి.

**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 6** రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ పునరుద్ధరించాలి కార్యకర్తల సంపూర్ణ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వానన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయించిన బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి..దేవుళ్ళ మీద ఒట్టు వేసి మాట తప్పినోడివి నువ్వు రేవంత్ .. నీ ఛాలెంజ్ మాటలకూ విలువ లేదు, నీకు విలువ లేదు వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందా? ప్రభుత్వాన్ని నిలదీసిన వేముల ప్రశాంత్ రెడ్డి విద్యుత్ డిస్కమ్ ల విభజనతో రైతాంగానికి తీరని అన్యాయం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేసి ఉచిత విద్యుత్‌కు చెల్లుచీటి పాడేందుకే కాంగ్రెస్, బీజేపీల కుట్ర

"తెలంగాణను అగ్రస్థానంలో కేసీఆర్ నిలిపితే .. కాంగ్రెస్ పాలనలో మళ్లీ నాటి పాత రోజులే వచ్చాయి" --

రైతు పక్షపాతి కేసీఆర్ పాలనకు.. కాంగ్రెస్ అవినీతి కుంభకోణవిధానాలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా! కేసీఆర్ నిర్మించిన పచ్చని తెలంగాణను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేస్తుంది కేసీఆర్ 10 ఏళ్లలో తెచ్చిన అప్పు ?4 లక్షల కోట్లు అయితే..కాంగ్రెస్ 2.5 ఏళ్లలోనే ?4 లక్షల కోట్లు తెచ్చారు కేసీఆర్ హయాంలో ఆస్తుల సృష్టి.. రేవంత్ పాలనలో అంతా లూటి పెట్రోల్, డీజిల్, ఎరువులు, నిత్యవసర ధరలు పెంచి దేశం పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ జెండాను,గద్దెను ముట్టుకుంటే మీ పాలనలో మోసపోయి దగాపడ్డ మహిళలు, రైతులు, యువకులు మీ కాంగ్రెస్ జెండా గద్దెలనే కూల్చేస్తారు

ఆంధ్రా పాలకుల గద్దల చేతుల్లో తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో ఉంది కేసీఆర్ నాయకత్వమే..తెలంగాణకు శ్రీరామరక్ష..బీఆర్ఎస్ సభ్యత్వాలను విజయవంతం చేయాలి

బాల్కొండ :

యూరియా యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలనీ వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సభలో ఉన్న ప్రతి ఒక్కరితో చేతులెత్తించి ప్రశాంత్ రెడ్డి మద్దతు కూడగట్టారు. ఈ డిమాండ్ ల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని మోర్తాడ్ లలిత గార్డెన్ లో జరిగిన సభ్యత్వ నమోదు,(ఎస్ ఐ ఆర్ ) అవగాహనా మరియు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేసారు.

కేసీఆర్ పాలనలో రైతులు కేవలం ఒక ఫోన్ కాల్‌తో యూరియా వారి పొలం లోకి చేరేదని , నేడు కాంగ్రెస్ తెచ్చిన సరికొత్త 'యాప్' నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయని ప్రశాంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఈ యాప్ వల్ల రైతులు మీ-సేవ కేంద్రాల చుట్టూ, అధికారుల చుట్టూ వారాల తరబడి తిరగాల్సి వస్తోందన్నారు. ఒక రైతు 20 సంచుల ధాన్యం అమ్మాలనుకుంటే,ఒకేసారి కాకుండా దఫదఫాలుగా నాలుగేసి సంచుల చొప్పున యాప్‌లో అనుమతి ఇస్తున్నారని, దీనివల్ల రైతు ఐదుసార్లు కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఎద్దేవా చేశారు. ఈ అనాలోచిత నిర్ణయాలతో రైతులపై ఏమాత్రం అవగాహన, ప్రేమ లేని ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలిచిపోయిందన్నారు.

రైతులను ఇబ్బంది పెడుతున్న 'యాప్' నిబంధనలను తక్షణమే





రద్దు చేయాలనీ వచ్చిన కార్యకర్తల మద్దతుతో ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. ఆ నాడు రైతన్నలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు, దేశంలోనే ఎక్కడా లేని విధంగా వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేశారని కొనియాడారు. కేసీఆర్ గారి హయాంలో రైతులు ఎంతో ధీమాగా పంటలు పండించుకున్నారని, నేడు ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. వ్యవసాయానికి కేవలం మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని అనడం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.

"రైతులకు 3 గంటలు, 11 గంటలు లేదా 14 గంటల కరెంట్ ఏమాత్రం సరిపోదు.పంటలు సముచితంగా పండాలంటే గతంలో మాదిరిగా 24 గంటల పూర్తి ఉచిత విద్యుత్ పునరుద్ధరించాల్సిందే అని ఆయన డిమాండ్ చేశారు. మూడు గంటల విద్యుత్ ప్రకటనతో రైతుల పొట్ట కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.నిజామాబాద్ జిల్లాతో పాటు బాల్కొండ నియోజకవర్గంలో పసుపు సాగు చేసే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు.ప్రస్తుతం పసుపు పంటల సాగు సమయం మరియు విత్తనాల సీజన్ ప్రారంభమైనందున రైతుల విద్యుత్ అవసరాలు మరింత పెరిగాయన్నారు. ప్రభుత్వం ప్రతీకార ధోరణి వీడి సరిపడా విద్యత్ అందజేయాలనీ డిమాండ్ చేస్తూ నాయకుల మద్దతుతో తీర్మానం చేసారు.

రైతుల సమస్యలపై అసెంబ్లీ లోపలా, వెలుపలా బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.ధాన్యం సేకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ఇటీవల నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆందోళన కలిగించాయని అన్నారు.ప్రభుత్వం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించకపోవడంతో క్వింటాల్‌కు 10 నుంచి 12 కిలోల వరకు తరుగు తీస్తున్నారని, సంచులు,లారీల కోసం రైతులే ఖర్చు భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు.

ధాన్యం సేకరణలో కేంద్ర ప్రభుత్వ విధానాలను కారణంగా చూపడం సరైన కాదని,కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనూ ఇదే కేంద్ర విధానం ఉన్నప్పటికీ రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేశారని గుర్తు చేశారు.రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి విద్యుత్ శాఖను విభజించి రైతులకు అందుతున్న ఉచిత విద్యుత్ సరఫరాను దెబ్బతీయాలని చూస్తున్నాయని వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కమర్షియల్, ఇండస్ట్రియల్ రంగాల ఆదాయంతో రైతులకు ఉచిత విద్యుత్ అందించామని తెలిపారు. ప్రస్తుతం లాభదాయక విభాగాలను ప్రైవేటుకు అప్పగించి, వ్యవసాయ రంగాన్ని మాత్రమే ప్రభుత్వ పరిధిలో ఉంచే కుట్ర జరుగుతోందని విమర్శించారు. దీంతో భవిష్యత్తులో రైతులు విద్యుత్ అందకుండా ఉండే ప్రమాదం ఉందన్నారు. దేశం, ధర్మం పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుల, రైతుల జేబులు గుల్ల చేస్తోందని ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. గతంలో రూ. 1,200 ఉన్న డీఏపీ బస్తా ధరను నేడు రూ. 2,150 కి పెంచారని, రూ. 1,400 ఉన్న జీలుగు ధరను రూ. 2,400 కి పెంచి రైతులపై అదనపు భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటాయని,గ్యాస్ సిలిండర్ ధర రూ.1,150 దాటిందని గుర్తుచేశారు.ఉప్పు, పప్పు,టమాటా,ఉల్లిపాయలతో సహా నిత్యావసరాల ధరలన్నీ పెంచడం సామాన్యుడి నడుం విరిచారని దుయ్యబట్టారు. కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు దోచిపెడుతూ, పేద ప్రజల రక్తాన్ని పిండుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తిగా దగా అని శ్రీ ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. బాల్కొండ నియోజకవర్గంలో మొత్తం 53,000 మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉండగా, కేవలం 23,000 మందికి మాత్రమే అయిందని, ఇంకా 30,000 మంది రైతులకు రుణమాఫీ కాలేదు అని గణాంకాలతో సహా నిరూపించారు. అర్హులైన వారందరికీ రుణమాఫీ అయ్యే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, రైతాంగానికి జరుగుతున్న అన్యాయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# రుణమాఫీ విషయంలో మాట తప్పిన రేవంత్ రెడ్డి అని తెలిపిన ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి

**ప్రజా జ్యోతి,బాల్కొండ జూన్ 6** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ విషయంలో దేవుళ్లపై ఒట్లు వేసి మాట తప్పినందుకు ఇప్పుడు అదే దేవుళ్ళ దగ్గరికి వెళ్లి ఆయా గుడులకు నిధులు ఇస్తూ ప్రాయాచిత్తం చేసుకోవడానికి నిధులు ఇస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి ఏద్దేవా చేసారు. గత కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసిన అప్పు కేవలం రూ. 4 లక్షల కోట్లు మాత్రమే. ఆ అప్పుతో కాళేశ్వరం లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెక్ డ్యామ్ లు,75 వేల కోట్ల రైతుబంధు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, అలాగే రూ. 200 పెన్షన్‌ను రూ. 2,000కు పెంచారు, కళ్యాణలక్ష్మి కింద రూ. 1,00,116 అందించారు, గొర్రెల పంపిణి , చేపల పంపిణీ, చేనేత, బీడీ కార్మికులకు చేయూత,మైనారిటీల, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వెయ్యి గురుకుల పాఠశాలలు నిర్మించి తెలంగాణను ఆదర్శంగా నిలిపారు. కేసీఆర్ అప్పు చేసి తెలంగాణలో సంపదను, ఆస్తులను సృష్టించారు.కేసీఆర్ అప్పులు చేశారని విమర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర (2.5) సంవత్సరాల స్వల్ప కాలంలోనే ఏకంగా రూ. 4 లక్షల కోట్లు అప్పు చేశారని మరి ఈ రూ. 4 లక్షల కోట్ల అప్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారు చేసిన అప్పులు పరిధిలోపలే ఉన్నాయి కాబట్టి ఆ అప్పులతో రాష్ట్ర ఆస్తులను పెంచారు కాబట్టే, ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్తగా 4 లక్షల కోట్ల అప్పులు పుట్టాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో మహిళలకు తులం బంగారం ఇస్తామని,మహిలలకు ప్రతి నెలా రూ. 2,500 ఇస్తామని, రూ. 2,00,000 రుణమాఫీ చేస్తామని, రూ. 15,000 రైతు భరోసా ఇస్తామని, పెన్షన్లను రూ. 4,000కు పెంచుతామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు తప్పుడు పద్ధతుల ద్వారా బీఆర్ఎస్ అనుకూల ఓట్లను తొలగించేందుకు కుట్రలు చేసే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు.మన ఓట్లను కాపాడుకోవడంతో పాటు, కొత్త ఓట్లు చేర్పించడం, ఎక్కడా డూప్లికేట్ (దొంగ) ఓట్లు నమోదు కాకుండా మన బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఆంధ్రా పాలకుల గద్దల చేతుల్లో తెలంగాణ అస్తిత్వం మరోసారి ప్రమాదంలో పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ముందుకు పెట్టి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణను మళ్లీ తమ ఆధీనంలోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ఆస్థిత్వాన్ని , రాష్ట్ర ప్రయోజనాలను కాపాడగల నాయకత్వం కేసీఆర్ అని తెలంగాణకు ఆయనే శ్రీరామరక్ష అని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని గ్రామాలు, వార్డులు, బస్తీల స్థాయిలో విస్తృతంగా సభ్యత్వాలు నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సభ్యత్వ నమోదు జిల్లా ఇంచార్జ్ ఎ+ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి, హన్మంత్ షిండే, జజాలా సురేందర్, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ దావ వసంత, రాజారామ్ యాదవ్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, బూత్ స్థాయి ఏజెంట్లు మరియు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ

**గాంధారి, జూన్ 06(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తండాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌ను కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం హైదరాబాద్‌లోని యూఎస్ఎం కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో తండాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సీసీ డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇప్పటివరకు సీసీ రోడ్లు లేని గ్రామాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.నాయకుల వినతిపై ఎమ్మెల్యే మదన్‌మోహన్ సానుకూలంగా స్పందించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని తండాలు, గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచిస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే హామీపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ శంకర్ నాయక్, సర్దార్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్, మతుసంగం సర్పంచ్ వందన-బలవంత్‌రావు, నాయకులు శ్రీకాంత్, గ్యానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కళాకారులను ఆదుకోవాలి- ప్రజానాట్యమండలిరాష్ట్ర నాయకులు- సిర్ప లింగం

**గాంధారి, జూన్ 6 (ప్రజాజ్యోతి)** ప్రజా చైతన్యానికి అద్దం పట్టే కళలను, కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం రక్షించాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు సిర్ప లింగం డిమాండ్ చేశారు. గాంధారి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజానాట్యమండలి జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజల సమస్యలపై నిరంతరం గొంతెత్తి పాటల ద్వారా చైతన్యం కల్పించిన ప్రజా కళాకారులు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్న కళాకారుల సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన ప్రోత్సాహం, రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ప్రజా కళాకారుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో త్వరలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జానపద ఉత్సవాలను విజయవంతం చేసేందుకు జిల్లాలోని కళాకారులంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు మోతిరాం, దప్పు గణేష్, నర్సిరెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు



## గాంధారి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**గాంధారి, జూన్ 06 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సంఘ బలోపేతం, సభ్యుల సంక్షేమం, సామాజిక అభివృద్ధిపై చర్చించారు.మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా కమ్మరి సురేష్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా వడ్ల నారాయణ, వడ్ల వెంకటేశం, వడ్ల రమేష్, వడ్ల ప్రభాకర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఆవుసుల శ్రీకాంత్, కార్యదర్శులుగా కమ్మరి సాయిలు, వడ్ల చిన్న విట్టల్, వడ్ల హన్మాండ్లు బాధ్యతలు చేపట్టారు. కోశాధికారిగా వడ్ల చందును ఎన్నుకున్నట్లు జిల్లా కమిటీ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్ల భీమయ్య మాట్లాడుతూ, సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి సంఘటిత శక్తే బలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గాంధారి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించిన గ్రామస్తులు



**ప్రజా జ్యోతి బాల్కొండ జూన్ 6** బాల్కొండ మండలకేంద్రంలో విద్యుత్తు అంతరాయం సమస్య పై గ్రామస్థులు డి ఈ,ఏ డి లకు పిర్యాదు చేశారు.అనంతరం బాల్కొండ మండల కేంద్రంలో గత 2 నెలలు గా బాల్కొండ గ్రామంలో గృహ అవసరాలకు మరియు వ్యవసాయ అవసరాల కు అడుగు అడుగు న కరెంట్ అంతరాయం ఏర్పడుతుందని దీనితో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్థులు అంజగౌడ్, రాజుగౌడ్, రాజకుమార్,విడీసీ సభ్యులు గడ్డం రవి,గోపు గంగాధర్, సాగర్ సుమారు 200 మంది గ్రామస్థులు ఆగ్రహం ఆవేదన వ్యక్తపరిచారు. హుటాహుటిన విద్యుత్ శక్తి అదికారులు డి ఈ రఘు, ఏ డి ఈ శ్రీనివాస్,ఏ ఈ లు స్పందించి త్వరలో బాల్కొండ కు సిబ్బంది కొరత లేకుండా చూస్తామని గ్రామంలో పలు విద్యుత్ సమస్యలకు కావలసిన మెటీరియల్స్ బాల్కొండ ప్రజలకు మంజురు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలను డి ఈ రఘు,ఏ డి ఇ శ్రీనివాస్,ఏ ఈ శాంతిపజేశారు.అనంతరం ప్రజలు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతుల అంగీకారం లేకుండా డిమాండ్ చేయవద్దు

**నిజామాబాద్ అర్బన్ (ప్రజా జ్యోత)జూన్ 6** జిల్లాలో ఎరువుల దుకాణం, వివిధ సంస్థల ద్వారా యూరియా, ఇతర ఎరువులు కొనే రైతులకు వారి అలంకారం లేకుండా వేరే ఏ రకమైన ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయకూడదు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో సూచించారు యూరియా ఎరువులు కొనుగోలు చేసేందుకు వచ్చే రైతులకు నానో యూరియా కొనుగోలు చేయాలని కొంతమంది ఎరువుల దుకాణదారులు వివిధ సంస్థల వారు ఒత్తిడి చేస్తున్నారని జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందని యూరియా ఎరువులతో ముడి పెడుతూ ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని రైతులను బలవంతం చేయడం సమంజసం కాదని రైతుల కోరిన ఎరువులు మాత్రమే వారికి అందించాలని సూచించారు ఇది అబద్ధం అతిక్రమిస్తూ రైతులను ఎవరైనా ఒత్తిడి చేస్తే తగు చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు



# జూన్ 10 తేదీకల్లా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం...

## రైస్ మిల్లర్లు రైతులకు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్







**నాగిరెడ్డిపేట్,జూన్ 6(ప్రజాజ్యోతి);** జిల్లాలో జూన్ 10 నాటికల్లా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు.శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లోని వరిధాన్యం కోనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా లారీల కొరత లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షించాలని జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిసిఓ రామ్మోహన్ రావు, సంబంధిత అధికారులను ఆదేశించారు. లారీలు రాకపోవడం వల్లనే ధాన్యం నిలువలు పేరుకుపోతుందని తమ ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని రైతులు మొరపెట్టుకున్నారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ యాసంగికి జిల్లాలో 402 కొనుగోలు కేంద్రాల్లో 62 వేల 830 మంది రైతుల నుంచి 4 లక్షల 25వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కోనుగోలు చేశామని, దీనికి గాను రైతులకు 930 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు.మండలంలో జూన్ 10 తేదీకల్లా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వంద శాతం పూర్తిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు,డిఎం శ్రీకాంత్,పీడీ శ్రీనివాస్,డిటి సురేష్,ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్,తహసీల్దార్ భిక్షపతి, ఏపీఎం రాం నారాయణ గౌడ్,మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ దుందిగల్ల నర్సింలు,సొసైటీ సీఈవో సందీప్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ లు సంజీవరావు,రోజాబాబు తదితరులు పాల్గొన్నారు. రైతుల సమస్యను పరిష్కరించి అదనపు కలెక్టర్ నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రంలో కొంత మంది రైతులు గత ఆదివారం ధాన్యాన్ని తూకం వేసి నసుర్లబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలోని రామకృష్ణ రైస్ మిల్లుకు ధాన్యం పంపిస్తే బస్తాకు 3కిలోలు తరుగు పోతుందని,తరుగు ఇస్తేనే ధాన్యాన్ని అన్లోడ్ చేస్తామని రైస్ మిల్లర్ల యాజమాని తెలుపుతున్నారని రైతులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సంబంధిత రైస్ మిల్లర్ యాజమానితో మాట్లాడి రైతులు చెన్ని పట్టిన ధాన్యంలో తరుగు ఏవిధంగా తీస్తావని,ఎలాంటి తరుగు లేకుండా వెంటనే ట్రక్ సీట్ మార్చాలని రైస్ మిల్లర్ యజామానికి ఆదేశించాడు.దింతో రైతులు అదనపు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# లింగయ్యపల్లిలో 99 రోజుల పజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

## గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే బలమని అధికారుల పిలుపు





**కామారెడ్డి రూరల్, జూన్ 06 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండల పరిధిలోని లింగయ్యపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, తాగునీటి సరఫరా, వ్యవసాయాభివృద్ధి తదితర అంశాలపై గ్రామస్థులతో విస్తృతంగా చర్చించారు. గ్రామసభలో గ్రామ ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా గ్రామంలోని రహదారుల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, తాగునీటి సౌకర్యాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, గ్రామ పరిశుభ్రత, ఉపాధి హామీ పనుల అమలు వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, సూచనలను అధికారులు నమోదు చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు గ్రామసభల్లో చురుకుగా పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఏఈఓ నరేష్ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాల గురించి వివరించి, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామంలో పోషకాహారం, ఆరోగ్య సేవలు, తల్లీబిడ్డల సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిపాదనలను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శిరీష, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామసభ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# సరంపల్లిలో బడిబాట కార్యక్రమం




## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు

### ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి

**కామారెడ్డి రూరల్, జూన్ 06 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని సరంపల్లి గ్రామంలో విద్యార్థుల నమోదు పెంపు, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వీధులు, కాలనీల్లో గడపగడపకు తిరుగుతూ తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని ఉపాధ్యాయ బృందం విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక తరగతి గదులు, పరిశుభ్రమైన తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, క్రీడా సామగ్రి, డిజిటల్ బోధన, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు వంటి అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని, విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి అనుకూలమైన వాతావరణం ప్రభుత్వ పాఠశాలల్లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించడం సమాజ బాధ్యత అని అవగాహన కల్పించారు. పాఠశాలల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి మంచి స్పందన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అభినందిస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ గంగాధర్ రావు, ఉపాధ్యాయులు ప్రభాకర్, రవి, గోపాల్, రామకృష్ణ, సీఆర్పీ చిరంజీవి, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించడంతో పాటు, విద్యార్థుల నమోదు సంఖ్య పెరగడానికి ఇది దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కోటాల్‌పల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక స్పెషల్ గ్రామ సభ

ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామ సభలే వేదిక
-- ప్రత్యేక అధికారి డీపీఓ మురళి

గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం
-- ఎంపీఓ త్రివేద్ కుమార్



**కామారెడ్డి రూరల్, జూన్ 6 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమం, గ్రామ స్థాయి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి మండలంలోని కోటాల్‌పల్లి గ్రామంలో స్పెషల్ గ్రామ సభను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామ సభకు వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. గ్రామ సభకు ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) మురళి హాజరై గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు, అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వ్యవసాయ అవసరాలు, సంక్షేమ పథకాల అమలు, విద్య, వైద్యం, అంగన్‌వాడీ సేవలు, గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డీపీఓ మురళి మాట్లాడుతూ గ్రామ సభలు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అత్యంత ముఖ్యమైన వేదికలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ అవసరాలు, సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందించాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎంపీఓ త్రివేద్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గ్రామ సభల్లో ప్రజలు చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయడం అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్‌కుమార్ గ్రామంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సభకు వివరించారు. గ్రామంలోని మౌలిక సదుపాయాల మెరుగుదలకు చేపడుతున్న చర్యలను తెలియజేశారు. ఉపసర్పంచ్ గోపాల్ గ్రామ ప్రజల తరఫున పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు గంగయ్య, లత, బాలయ్య, గీత, రమేశ్ తమ తమ వార్డులకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అవసరాలను సభలో ప్రస్తావించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవలక్ష్మి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఆదాయ-వ్యయ వివరాలను సభకు వివరించారు. అలాగే మిషన్ భగీరథ ఏఈ, వ్యవసాయ శాఖ అధికారి, గ్రామ పాలన అధికారి, విద్యుత్ శాఖ లైన్‌మెన్, అగ్నిమాపక శాఖ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తమ శాఖలకు సంబంధించిన సేవలు, ప్రజలకు అందుబాటులో ఉన్న పథకాలు, అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామ ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సభలో పాల్గొన్న గ్రామస్తులు తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సమస్యలు, వ్యవసాయ అవసరాలు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రామ రహదారుల అభివృద్ధి తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అధికారులు ప్రజల సూచనలను నమోదు చేసి సంబంధిత శాఖల ద్వారా పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యంగా నిర్వహించిన ఈ స్పెషల్ గ్రామ సభ గ్రామ ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా ముగిసింది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, యువకులు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.

## 'తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి'



**తుంగతుర్తి, జూన్ 06 :** అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే బాధ్యత వహించి కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ తుంగతుర్తి మండల మాజీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా రైతులు ధాన్యాన్ని తెచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తడిసిపోయిందన్నారు. అందుకే అబద్ధాల రైతు వ్యతిరేఖ ప్రభుత్వానికి తగిన శాస్తి చేసేందుకు అవకాశం కోసం రైతులు, ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు యాకూనాయక్, భాస్కర్, వీరన్న, కొండగడుపుల వెంకటేష్, నల్లబెల్లి వెంకటేష్, లింగయ్య పాల్గొన్నారు.

# ఉగ్రవాయి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామసభ

**గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే కీలకం :**
**జిల్లా పరిషత్ సీఈఓ చందర్ నాయక్**
**ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారులకు పలు ఆదేశాలు**
**గ్రామసభ విజయవంతానికి కృషి చేసిన సర్పంచ్ మహేష్ గౌడ్**





**కామారెడ్డి రూరల్, జూన్ 06 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) చందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి సూచనలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రామస్థులతో ముఖాముఖిగా సమావేశమై వారి అభిప్రాయాలను విన్న ఆయన, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించే అభివృద్ధి ప్రణాళికలే గ్రామాల సమగ్రాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

గ్రామసభ ప్రారంభానికి ముందు గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి హామీ పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, గ్రామ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా మరియు ఆరోగ్య సేవల అమలుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఈఓ చందర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామాల అవసరాలను గుర్తించి భవిష్యత్ అభివృద్ధికి కార్యాచరణ రూపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామస్థులు తమ గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గ్రామసభల్లో ప్రతిపాదించాలని, ప్రజల అవసరాల ఆధారంగా రూపొందిన ప్రణాళికలే విజయవంతమవుతాయని అన్నారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామసభలో గ్రామ ప్రజలు తాగునీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా సమస్యలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, గ్రామ పారిశుద్ధ్యం, వైద్య సేవల మెరుగుదల, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన పలు అంశాలను సీఈఓ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఉపాధి హామీ పథకం అమలు, పింఛన్ల పంపిణీ, సంక్షేమ పథకాల అమలు, గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న సీఈఓ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. గ్రామాల్లో చేపట్టే ప్రతి పని నాణ్యత ప్రమాణాలతో ఉండాలని, ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. గ్రామసర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గ్రామంలో తాగునీటి సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, రహదారుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామసభలకు అత్యంత ప్రాధాన్యత ఉందని సీఈఓ పేర్కొన్నారు. గ్రామసభలు ప్రజల గొంతుకగా పనిచేస్తాయని, ప్రజల సూచనలు ప్రభుత్వ ప్రణాళికలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాల భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించవచ్చని వివరించారు. అనంతరం గ్రామంలోని పలు అభివృద్ధి పనులను జిల్లా పరిషత్ సీఈఓ పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను ప్రశ్నించి అవసరమైన సూచనలు చేశారు. అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) హబ్సిబ్ రాణి, ఏపీఓ అన్నపూర్ణ, ఆరోగ్య శాఖ వైద్యులు, ఆర్ అండ్ బి శాఖ ఏఈ, వ్యవసాయ, పశుసంవర్ధక, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, యువకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరగగా, ప్రజల నుంచి వచ్చిన సూచనలు, అభ్యర్థనలను అధికారులు నమోదు చేసి ప్రణాళికలో పొందుపరచనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అధికారి స్వయంగా గ్రామానికి వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ ప్రత్యేక గ్రామసభ విజయవంతంగా ముగిసింది.

# కొత్తగా జన్మించిన దూడకు విజయవంతంగా అట్రేషియా అనీ శస్త్రచికిత్స

**పుట్టుకతో గుదద్వారం లేని దూడకు ప్రాణదాతలైన పశువైద్యులు**
**సకాలంలో చికిత్సతో దూడ ప్రాణాలను కాపాడిన వైద్య బృందం**
**రైతుల్లో అవగాహన పెంచాల్సిన అవసరం పశువైద్య నిపుణులు**





**కామారెడ్డి, రూరల్ జూన్ 06 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన రైతు అండిగా సంగారావు గారి రెండు రోజుల వయస్సు గల దూడకు పుట్టుకతోనే ఉన్న అరుదైన జన్యుపరమైన లోపాన్ని గుర్తించి ప్రభుత్వ పశువైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు. ఈ ఘటన పశువైద్య రంగంలో మరో విజయవంతమైన వైద్య సేవగా నిలిచింది.

రైతు సంగారావు గారి దూడ జన్మించిన తర్వాత పాలుతాగుతున్నప్పటికీ మలం విసర్జించకపోవడం, క్రమంగా కడుపు ఉబ్బడం, అసౌకర్యంగా ప్రవర్తించడం వంటి లక్షణాలు కనిపించాయి. దూడ పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో రైతు వెంటనే కామారెడ్డి ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ దూడను పరీక్షించిన పశువైద్య నిపుణులు డాక్టర్ రవికిరణ్ (కామారెడ్డి), డాక్టర్ రమేష్ (తాడ్వాయి) దూడకు పుట్టుకతోనే గుదద్వారం లేకపోవడం వల్ల ఏర్పడే “అట్రేషియా అనీ (ఆట్రేశియ అని )” అనే జన్యుపరమైన లోపం ఉన్నట్లు నిర్ధారించారు. పశువైద్యుల వివరాల ప్రకారం అట్రేషియా అనీ అనేది దూడలు, పిల్ల దూడలు మరియు ఇతర పశువుల్లో అప్పుడప్పుడూ కనిపించే అరుదైన పుట్టుకతో వచ్చే లోపం. ఈ పరిస్థితిలో గుదద్వారం పూర్తిగా ఏర్పడకపోవడం వల్ల మలం బయటకు వెళ్లే మార్గం ఉండదు. దీంతో జీర్ణవ్యవస్థలో తీవ్ర సమస్యలు తలెత్తి, సకాలంలో చికిత్స అందించకపోతే దూడ ప్రాణాపాయ స్థితికి చేరుకునే ప్రమాదం ఉంటుంది.

దూడ పరిస్థితిని పరిశీలించిన వైద్యులు అత్యవసరంగా ప్రత్యేక శస్త్రచికిత్స నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్స చేసి సహజ గుదద్వార మార్గాన్ని సృష్టించారు. శస్త్రచికిత్స అనంతరం దూడ సాధారణంగా మలం విసర్జించడం ప్రారంభించిందని, ప్రస్తుతం ఆరోగ్యంగా కోలుకుంటోందని వైద్యులు వెల్లడించారు. శస్త్రచికిత్స విజయవంతం కావడంతో రైతు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికిరణ్, డాక్టర్ రమేష్ మాట్లాడుతూ పుట్టిన దూడల్లో కొన్ని జన్యుపరమైన లోపాలు కనిపించే అవకాశముందని తెలిపారు. దూడ పాలుతాగినా మలం విసర్జించకపోవడం, కడుపు ఉబ్బడం, అసహనంగా ప్రవర్తించడం వంటి లక్షణాలు కనిపిస్తే రైతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప పశువైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ఇటువంటి సమస్యలను ప్రారంభ దశలో గుర్తిస్తే శస్త్రచికిత్స ద్వారా సులభంగా పరిష్కరించి దూడల ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.

ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశుసంపద రైతులకు ఆర్థికంగా ఎంతో ముఖ్యమైనదని, ప్రతి దూడను విలువైన ఆస్తిగా భావించి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

విజయవంతమైన శస్త్రచికిత్స అనంతరం రైతు అండిగా సంగారావు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమయానికి వైద్య సేవలు అందించి తన దూడ ప్రాణాలను కాపాడిన డాక్టర్ రవికిరణ్, డాక్టర్ రమేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘటన పశువైద్యుల నైపుణ్యానికి నిదర్శనంగా నిలవడంతో పాటు, పశువుల ఆరోగ్య సమస్యల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది. సకాలంలో గుర్తింపు, సరైన చికిత్స, వైద్యుల అంకితభావం ఉంటే ఎంత క్లిష్టమైన సమస్యనైనా అధిగమించవచ్చని ఈ విజయవంతమైన శస్త్రచికిత్స నిరూపించింది.

## తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకు..
## ఇంటిని వయో వృద్ధులకే అప్పగించిన కలెక్టర్



**మిర్యాలగూడ, జూన్ 06 :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఇంజం చంద్రకళ భర్త రమణారెడ్డి(70) వయోవృద్ధులు. వీరికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉంది. వారి విద్యాభ్యాసం, పెళ్లిళ్లు వంటి బాధ్యతలు అన్నీ నిర్వర్తించడం జరిగింది. వీరికి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఇంజంవారిగూడెంలో వ్యవసాయ భూమి, మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఓ ఇళ్లు కలదు. వీరి పేరు మీద ఉన్నటువంటి ఇంటిలో కుమారుడు గత ఐదేండ్లుగా నివాసం ఉంటూ తల్లిదండ్రులను రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. పక్షవాతం, మోకాళ్ల ఆపరేషన్, ఇతర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న వయోవృద్ధులు ఆర్డీఓ ట్రిబ్యునల్ అలాగే అప్పిలేట్ ట్రిబ్యునల్, సీనియర్ సిటిజెన్స్ చట్టాన్ని ఆశ్రయించడంతో వయోవృద్ధుల చట్టం 2007ను అనుసరించి జిల్లా కలెక్టర్ గత నెల 15వ తేదీన సదరు ఆస్తిని వారికి స్వాధీనపరచాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను అమలు పరచాల్సిందిగా ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి వివిధ డిపార్ట్‌మెంట్ల సమన్వయంతో జరపాలని గత 23వ తేదీ ఉత్తర్వులు ఇవ్వడంతో ఉత్తర్వుల అమలులో భాగంగా మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి, స్థానిక సీఐ నాగభూషణం, తాసీల్దార్ సిబ్బంది, రెవెన్యూ, మహిళా శిశు, దివ్యాంగుల వయో వృద్ధుల శాఖ అందరు కలిసి ఆ వయో వృద్ధులను శనివారం వారి ఇంటిలోకి చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సైదులు, అనిల్ కుమార్, గోపమ్మ, మున్సిపల్ సిబ్బంది సాజిద్, సాంబయ్య, రెవెన్యూ శాఖ నుండి రాజు, ఆర్ఐ, సిడిపిఓ కార్యాలయం నుండి రాములు గారు నాగిరెడ్డి నవీన్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

**హైదరాబాద్ :** తెలంగాణలోని పలు జిల్లాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వాన కారణంగా అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు పట్టణాలు, గ్రామాల్లో రహదారులపై వర్షపు నీరు ఉద్ధృతంగా ప్రవహించడంతో సాధారణ జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది.జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్, కరీంనగర్ పట్టణం, హుజూరాబాద్, సిద్ధిపేట జిల్లాలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలతో పాటు ములుగు జిల్లాలోని మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల రోడ్లు వాగులను తలపించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.

## సింగరేణిలో భారీ కుంభకోణం.. రూ.1,600 కోట్ల

**బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్**

**ఖమ్మం :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. ఈ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కేటీఆర్ ఒక లేఖ రాశారుసింగరేణిలోని పలు స్టాక్‌యార్డులలో బొగ్గు నిల్వల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం బొగ్గుపై సెస్, ఆదాయపు పన్ను చెల్లించినప్పటికీ, క్షేత్రస్థాయి తనిఖీల్లో నిల్వల మధ్య భారీ వ్యత్యాసం కనిపించిందని వివరించారు. ఈ వ్యవహారం వెనుక బొగ్గును అక్రమంగా తరలించి బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన భారీ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు.ఈ కుంభకోణం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం ఉందని, లేదా బాధ్యులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ మంత్రులకు మధ్య లోపాయికారీ సంబంధాలు ఉన్నాయేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ స్కామ్‌ను బయటపెట్టకుండా ఉండేందుకే తమ పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## కరీంనగర్ ఎస్ఈ కార్యాలయం ఎదుట పెన్షనర్ల నిరసన




**ముకరంపుర :** మే నెలకు సంబంధించిన పెన్షన్ ఇంత వరకు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ విద్యుత్ సంస్థ కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ముందు విద్యుత్ సంస్థ పెన్షనర్లు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కరోనా సమయంలోనూ సకాలంలో పెన్షన్ చెల్లించినా, ప్రస్తుతం మాత్రం జూన్ 6 వ తేదీ వరకు కూడా పెన్షన్ చెల్లించకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని పలువురు పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ సర్కిల్ పరిధిలో అన్ని క్యాడర్లకు చెందిన 2వేల మంది పెన్షనర్లు ఉన్నారని పేర్కొన్నారు. రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల పెన్షన్ చెల్లింపుల కోసం జెన్కో లో ప్రత్యేకంగా ట్రస్ట్ ఉందని, ప్రతినెలా ఇదే ట్రస్ట్ ద్వారా తమకు పెన్షన్ విడుదల అవుతుందని తెలిపారు. కొద్ది రోజుల క్రితం రైతు డిస్కం ఏర్పాటుపై ఈఆర్సీ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో పలువురు విద్యుత్ విశ్రాంత ఉద్యోగులు రైతు డిస్కం ఏర్పాటుపై వ్యతిరేకంగా అభిప్రాయాలు తెలియజేశారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. వినియోగదారుల ప్రయోజనాలు, సంస్థ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకునే రిటైర్డ్ ఉద్యోగులు తమ అభిప్రాయాలు తెలియజేశారే తప్ప తాము ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. ఇప్పటి కైనా వెంటనే పెన్షన్ ను ఒకటవ తేదీనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యపై దృష్టి సారించి సోషల్ మీడియాపై దృష్టి తగ్గించాలి..
## చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్‌చారి




**చిగురుమామిడి, జూన్ 6:** యువత విద్యపై దృష్టి సారించి సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలని చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్ చారి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు, రామంచ, గునుకులపల్లి, ముదిమాణిక్యం, ఓగులాపూర్ గ్రామాల్లో గ్రామ సభలు శనివారం గ్రామ సర్పంచ్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత, గ్రామస్తులు గ్రామాభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. మురికి కాలువలు, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణ చర్యలు, నీటిని పొదుపుగా వాడుకోవడం, మొక్కలు నాటడం మొదలు కార్యక్రమాలను చేపట్టాలని సిబ్బందికి గ్రామస్తులకు సూచించారు. ఈ గ్రామ సభలలో సర్పంచులు సాంబారి భారతమ్మ కొమురయ్య, ఒంటెల కిషన్ రెడ్డి, గునుకుల మధుసూదన్ రెడ్డి,బోయిని రమేష్, గడ్డం రమాదేవి, ఎంపీఓ బత్తిని కిరణ్ కుమార్, ఏఈ లు నిరంజన్ రెడ్డి, జ్ఞానేశ్వరి, లక్ పతి, ఇందుర్తి క్లస్టర్ పశువైద్యాధికారి సాంబరావు, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, శ్రీలక్ష్మి, అరుణ్, నరేష్, సుమంత్, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# షి టీమ్ అవగాహన సదస్సు

## ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ ఎస్.రష్మి పెరుమాళ్

**సిద్దిపేట :** పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. సీపీ రష్మి పెరుమాళ్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా షి టీమ్ ఆధ్వర్యంలో సురభి మెడికల్ కాలేజీలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ.బి. దుర్గ, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. లక్ష్మీబాబు ,కళాశాల ఏఓ అమృత్ పాల్ సింగ్, మరియు ఎంబీబీఎస్, నర్సింగ్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ వైద్యులు, పోలీసులు 24 గంటలూ ప్రజల కోసమే శ్రమిస్తారని, నిరంతరం బాధల్లో ఉన్న ప్రజలను చూస్తూ,ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాల్సిన బాధ్యత ఈ రెండు రంగాలపై ఉందన్నారు. ప్రస్తుతం 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని సాధ్యమైనంత తక్కువగా పంచుకోవాలని, ఆన్‌లైన్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడాలని కోరారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే, డబ్బులు లేదా డేటా దుర్వినియోగం కాకుండా ఉండటానికి ముందే సిమ్ కార్డ్‌ను మరియు బ్యాంకు



ఖాతాలను బ్లాక్ చేయాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవాలని పిలుపునిచ్చారు. జీవితంలో డ్రగ్స్‌కు ఎట్టిపరిస్థితుల్లోనూ 'నో' చెప్పాలని స్పష్టం చేశారు. సిద్దిపేటలో డ్రగ్స్ బారిన పడిన వారి కోసం డీ-అడిక్షన్ సెంటర్ అందుబాటులో ఉందని, ఎవరైనా వ్యసనపరులు ఉంటే అక్కడ చేర్పించేలా సమాచారం ఇవ్వాలన్నారు.

# గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

**కరీంనగర్ :** పచ్చదనం-పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు, ఓ నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకుచెత్త నిర్వహణ చేపట్టాలన్నారు.అవెన్యూ ప్లాంటేషన్,బడిబాట గురించి



వివరించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా, మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

**పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి**

**జల వనరులు సంరక్షించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక× 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలు




పంపిణీ చేయాలని, బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి.. స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జల వనరులు సంరక్షించాలని, ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, చెరువులు, గ్రామంలోని ఇంకుడు గుంతలు, పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్ జ్యోతి, మిషన్ భగీరథ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది.ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుసగా శుభవార్తలు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియలో స్పష్టమైన వేగం కనబరుస్తూ, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండో కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీవైఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 గెజిటెడ్ స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. చాలాకాలంగా ఖాళీగా ఉన్న ఈ ఉన్నత స్థాయి పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల పనితీరును మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నియామకాలు విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్ఠం చేయడానికి దోహదపడతాయని నిపుణులు భావిస్తున్నారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అర్హతలకు సంబంధించి కమిషన్ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయస్సు తప్పనిసరిగా 18 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లుగా నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని కమిషన్ స్పష్టం చేసింది. ఈ సడలింపుల వల్ల సీనియర్ అభ్యర్థులకు సైతం దరఖాస్తు చేసుకునేందుకు మంచి అవకాశం లభించనుంది.అర్హులైన అభ్యర్థులు జూన్ 12వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా జులై 19ని నిర్ణయించారు. చివరి నిమిషంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అభ్యర్థులు గడువు తేదీలోగా ముందే దరఖాస్తు చేసుకోవడం మంచిదని కమిషన్ సూచించింది.ఈ పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు, విద్యా అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, జిల్లాల వారీగా ఖాళీల కేటాయింపు, దరఖాస్తు రుసుము వంటి సమగ్ర సమాచారం కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ బిణజూబఇ.ణనీల.తిని ను సంప్రదించాలని కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి వెబ్‌సైట్‌లో పూర్తిస్థాయి నోటిఫికేషన్ పీడీఎఫ్‌ను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

## చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు : హరీశ్ రావు

**హైదరాబాద్ :** పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి



నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు.ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

**ఏపీతో చర్చలు ల్లేవు**

పాలమూరు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా, గోదావరి జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే తెలంగాణ ప్రజలకు శుభవార్త చెబుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఏపీతో చర్చలు జరిపినా రాష్ట్ర చట్టబద్ధమైన వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము 'పంచాయతీ' కంటే 'పరిష్కారానికే' ప్రాధాన్యత ఇస్తామని... పాలమూరు, డిండి పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ వస్తేనే మిగతా చర్చలు ముందుకు సాగుతాయని తేల్చి చెప్పారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వం కనీసం భూసేకరణ పనులను కూడా పూర్తి చేయకపోవడం వల్లే ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. కష్టకాలంలో కేసీఆర్‌ను ఆదుకున్న పాలమూరును అధికారంలోకి వచ్చాక ఆయన పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు. వలసల జిల్లా అయిన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సీఎం.. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు

# టాలీవుడ్ హీరోయిన్ల పాత్రలపై విమర్శలు.. గట్టి కౌంటర్ ఇచ్చిన నటి ఆషికా రంగనాథ్!



సౌత్ ఇండియన్ కమర్షియల్ సినిమాలలో, ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ హీరోల చిత్రాలలో హీరోయిన్ల పాత్రల నిడివి, వారి ఎంపికలపై వచ్చే విమర్శలకు ప్రముఖ నటి ఆషికా రంగనాథ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి టాప్ స్టార్స్ సరసన కేవలం భారీ రెమ్యునరేషన్, క్రేజ్ కోసమే హీరోయిన్లు నటిస్తున్నారని, నటనకు స్కోప్ లేని పాత్రలను గుడ్డిగా ఒప్పుకుంటున్నారని విమర్శకులు చేసే ఆరోపణలను ఆమె తీవ్రంగా తిప్పికొట్టారు. నటీమణులకు మద్దతుగా పరిశ్రమలోని అసలు వాస్తవాలను వివరిస్తూ ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు ప్రాధాన్యత లేకుండా పోవడానికి నటీమణులను నిందించడం ముమ్మాటికీ తప్పని, దీని వెనుక సినిమా ఇండస్ట్రీ నడిచే ఒక పెద్ద వ్యాపార వ్యవస్థ ఉందని ఆషికా పేర్కొన్నారు. చాలా మంది హీరోయిన్లకు ఇలాంటి భారీ పాన్-ఇండియా సినిమాల్లో నటించడం అనేది కేవలం నటనకు సంబంధించిన ఎంపిక మాత్రమే కాదని, తమ కెరీర్‌ను మార్కెట్‌లో నిలబెట్టుకోవడానికి చేసే ఒక వ్యూహాత్మక నిర్ణయమని (హాతీఘ్‌వస్త్రఅఎ స్పష్టం చేశారు. సాధారణంగా పెద్ద కమర్షియల్ చిత్రాలలో హీరోయిన్ పాత్రలు కేవలం యాక్షన్ సీక్వెన్స్‌ల మధ్యలో వచ్చే గ్లామరస్ విరామాలు లాంటివని, హీరోయిన్ స్వంత ఇమేజ్ కంటే హీరో ఎలివేషన్‌ను పెంచేలాగే ఆ పాత్రలను చాలా జాగ్రత్తగా డిజైన్ చేస్తారని అభిప్రాయపడ్డారు. అందుకే నటీమణులపై అనవసర నిందలు వేయడం ఆపి, ఇప్పటికీ ఇలాంటి గ్లామర్ పాత్రలనే ప్రేక్షకులు ఇష్టపడతారని నమ్ముతున్న మేకర్స్‌ను, ఈ పాతకాలపు వ్యవస్థను ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. నటీనటులు ఎప్పుడైనా తమకు వచ్చే అవకాశాల పరిధిలోనే బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారని, పెద్ద ప్రాజెక్ట్‌లలో భాగమవడం ద్వారా దేశవ్యాప్తంగా ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. ఒక సినిమాలో హీరోయిన్ పాత్ర సరిగ్గా రాయబడకపోతే ఆ తప్పు రచయితలు, దర్శకులదే కానీ.. ఆ పాత్రల్లో నటించిన మహిళలది కాదని ఆషికా రంగనాథ్ చెప్పుకొచ్చారు.




## మూడు భాషల్లో డబ్బింగ్ చెప్పిన విజయ్ సేతుపతి.. జూన్ 8న 'స్లమ్‌డాగ్' టీజర్

టాలీవుడ్ దర్శకుడు పూరీ జగన్నాథ్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ప్యాన్ ఇండియా చిత్రం 'స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్ర టీజర్ కోసం నటుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి డబ్బింగ్ పూర్తి చేసినట్లు పూరీ జగన్నాథ్ శనివారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ అప్‌డేట్‌లో అసలు విషయం ఏంటంటే.. విజయ్ సేతుపతి కేవలం ఒక భాషలోనే కాకుండా ఏకంగా మూడు భాషల్లో (తెలుగు, తమిళం, హిందీ) స్వయంగా డబ్బింగ్ చెప్పారు. ఈ విషయాన్ని పూరీ జగన్నాథ్ తన ఎక్స్ ఖాతాలో పంచుకుంటూ, విజయ్ సేతుపతి తన సొంత వాయిస్‌తో మూడు భాషల టీజర్‌కు అద్భుతమైన వాయిస్‌ను అందించారని, ఈ చిత్ర టీజర్‌ను జూన్ 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గతేడాది జూలైలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ప్రేక్షకుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తిగా ముగిసిందని, ప్రస్తుతం అన్ని భాషలకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి స్టైలిష్ గాగుల్స్ ధరించి, చేతిలో రక్తం అంటిన కత్తితో, కరెన్సీ నోట్ల పెట్టెల మధ్య నిలబడి ఉన్న లుక్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై పూరీ జగన్నాథ్, ఛార్మీ కౌర్, జేబీ నారాయణరావు కొండ్రొల్ల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ భాగస్వామ్యంతో ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి టబు, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరి పాత్రలు కథను మలుపు తిప్పే విధంగా ఎంతో బలంగా ఉంటాయని సమాచారం. హీరోయిన్ సంయుక్త పాత్ర ఎమోషనల్ గా, నటనకు మంచి స్కోప్ ఉన్నదిగా ఉంటుందని, ఈ పాత్ర పట్ల ఆమె ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తన అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న జాతీయ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.




## సుడిగాలి సుధీర్‌కి జోడీగా బిగ్ బాస్ బ్యూటీ

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'సుధీర్స్ జోకర్'. బిగ్ బాస్ ఫేమ్ అయేషా ఈ చిత్రంతో హీరోయిన్ గా పరిచయం కాబోతోంది. ఈ చిత్రంలో అభిరామి, మురళీ శర్మ, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని విజయ్ డొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు హీరోయిన్ అయేషా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు చెబుతూ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. 'సుధీర్స్ జోకర్' చిత్రంలో ఆమె షాలినీ అనే క్యారెక్టర్ లో తన అందంతో పాటు పర్ ఫార్మెన్స్ తో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. రీసెంట్ గా హీరో సుడిగాలి సుధీర్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన 'సుధీర్స్ జోకర్' మూవీ బ్యాంగర్ కు హ్యూజ్ రెస్పాన్స్ దక్కింది. ఒక ఇంట్రెస్టింగ్ కమర్షియల్ ఎంటర్ టైనర్ చూడబోతున్నామనే ఎక్స్ పెక్టేషన్స్ ఈ మూవీపై ఏర్పడుతున్నాయి.

## సమాజంలో మహిళలపై ఇంకా వివక్ష కొనసాగుతోంది.. బాలీవుడ్ నటి మాధురీ దీక్షిత్



సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ద్వంద్వ ప్రమాణాలపై, పితృస్వామ్య మనస్తత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు బాలీవుడ్ సీనియర్ నటి మాధురీ దీక్షిత్. ప్రేమ, బంధాల విషయంలో పురుషులను ఒకలా, స్త్రీలను మరోలా చూసే వివక్ష సమాజంలో ఇంకా బలంగా నాటుకుపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పురుషుల శృంగార ఎంపికలను సమాజం గొప్పగా చూస్తుందని, అదే సమయంలో మహిళలు అలాంటి ఎంపికలు చేసుకుంటే తప్పుగా చిత్రీకరిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇది పూర్తిగా పితృస్వామ్య సమాజమని, కాలం మారుతున్నా మొదటి నుంచి ఉన్న ఆ పాత ఆలోచనలే కొనసాగుతున్నాయని విమర్శించారు. పురుషుడికి ఎక్కువ మంది గర్ల్‌ఫ్రెండ్స్ ఉంటే అతడిని 'క్యాసనోవా' అని పిలుస్తూ గొప్పగా చూస్తారని, అదే ఒక మహిళకు ఎక్కువ మంది బాయ్‌ఫ్రెండ్స్ ఉంటే ఆమెను ఎంతో నెగెటివ్‌గా చూస్తూ రకరకాల పేర్లతో దూషిస్తారని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తన తాజా చిత్రం 'మా బెహన్' సమాజం సృష్టించిన ఇలాంటి సాంప్రదాయ నిబంధనలను, కట్టుబాట్లను బద్దలు కొడుతుందని 59 ఏళ్ల మాధురీ దీక్షిత్ తెలిపారు. ఈ సినిమాలో సమాజం సృష్టించిన ప్రతి నియమాన్ని తాము బ్రేక్ చేశామని, ఆ పాత్రలు చేస్తున్నప్పుడు తాము ఎంతో ఆనందించామని చెప్పారు. ఇందులోని పాత్రలు ఎంతో గందరగోళంగా, నిజ జీవితంలో ఉండే సాధారణ మనుషులకు ఎంతో దగ్గరగా, రిలేటబుల్‌గా ఉంటాయని ఆమె వివరించారు. సురేష్ త్రివేణి దర్శకత్వంలో తెరకెక్కిన 'మా బెహన్' ఒక బ్లాక్ కామెడీ థ్రిల్లర్ చిత్రం. ఇందులో మాధురీ దీక్షిత్‌తో పాటు తృప్తి డిమ్రి, ధరణ దుర్గా, రవి కిషన్, గీతాంజలి కుల్కర్ణి, అరుణోదయ్ సింగ్, శార్దూల్ భరద్వాజ్ కీలక పాత్రలు పోషించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967